ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

అనపర్తి: వైఎస్సార్ సీపీ అనపర్తి మండల ఎస్సీ సెల్ అనుబంధ కమిటీలో నూతనంగా నియమితులైన కమిటీ కార్యవర్గ ప్రతినిధులు మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులపకూరి గంగరాజు, అధికార ప్రతినిధి కొమ్మురి అబ్రహం ,సంయుక్త కార్యదర్శి దాసి సందీప్‌తోపాటు పార్టీ మండల కమిటీ సంయుక్త కార్యదర్శి పడాల శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేను కలిసి తమకు పదవులు వచ్చేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

అనపర్తి: ప్రజారోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని 12 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.7.49 లక్షల విలువ గల చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి ఒక వరమని, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ వైద్యం చేయించుకునే స్థోమత లేని పేదలకు ఎప్పటికప్పుడు ఆర్థిక సాయం అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు సత్తి గీతావరలక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, మహేంద్రవాడ సొసైటీ అధ్యక్షుడు జట్టారెడ్డి గారిఅబ్బు, పులుగుర్త గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి భామిరెడ్డి పాల్గొన్నారు.

ప్రపంచ జలదినోత్సవం

రాజానగరం: అవసరానికి మించి నీటిని వాడి వృథా చేయడం, భావితరాలకు నీటి సమస్యను అందించడమే అవుతుందని గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ పీఓ షేక్ మీరా అన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో కలిసి స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ జలదినోత్సవం నిర్వహించారు. నీటి సంరక్షణపై అవగాహన కలిగిస్తూ, చిత్రలేఖన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. దివాన్‌చెరువులోని వీజేస్ ఫార్మసీలో జలదినోత్సవం జరిగింది.



వలంటీర్ల సేవలు అభినందనీయం

అనపర్తి: ప్రజాసేవలో వలంటీర్ల సేవలు అభినందనీయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, రామవరం ఉప సర్పంచ్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి అన్నారు. 2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలోని రామవరం పరిధిలో ఇంటి పన్నులు వసూలు చేయడంలో చొరవ చూపిన వలంటీర్లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మంగళవారం గ్రామ సచివాలయంలో సర్పంచ్ గిరడా గంగాభవాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొని కృష్ణారెడ్డి మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో నూరుశాతం ఇంటి పన్నుల వసూళ్లు చేయడంలో వలంటీర్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారన్నారు. రామవరంలో అధిక శాతం ఇంటి పన్నులు వసూలు చేసిన ప్రతిభ కనబరిచిన వలంటీర్ వి.సురేఖకు ప్రోత్సాహకంగా రూ. 3 వేలు, ఎం.మౌనికాదేవికి ద్వితీయ బహుమతిగా రూ. 2 వేలు, సత్తి శ్రీదేవికి తృతీయ బహుమతిగా రూ. వెయ్యి నగదు బహుమతి, జ్ఞాపికలు, ఎం.సత్యవతి, టి.సునీల్ కుమార్‌లకు బహుమతులను సర్పంచ్, ఉప సర్పంచ్ చేతులమీదగా పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యులు నల్లమిల్లి భాగ్యలక్ష్మి, గొలుగూరి గౌతమి, పంచాయతీ వార్డు సభ్యులు నల్లమిల్లి వరలక్ష్మి, తాడేలు వెంకన్న, సచివాలయ కార్యదర్శులు పివి కృష్ణారెడ్డి, రామ్మోహన్ పాల్గొన్నారు.



వలంటీర్లకు బహుమతులు అందజేస్తున్న గంగాభవాని, కృష్ణారెడ్డి

ఇంటర్ సెకండియర్ పరీక్షలకు 12 మంది గైర్హాజరు

రంగంపేట: ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మంగళవారం లెక్కలు పేపర్–2ఎ, బోటనీ పేపర్–2, సివిక్స్ పేపర్–2 పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 219 మంది హాజరు కావాల్సి ఉండగా 212 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 229 మంది హాజరు కావాల్సి ఉండగా 224 మంది హాజరయ్యారని మొత్తం 12 మంది పరీక్షకు గైర్హజరు అయ్యారని పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ రామకృష్ణ తెలిపారు.

విద్యుత్ స్తంభం ఏర్పాటు విషయంలో ఘర్షణ

అనపర్తి: మండలంలోని పెడపర్తి దేవుడు కాలనీకి చెందిన ఓ ఇంటి ఆవరణలో ఉన్న విద్యుత్ స్తంభం తొలిగించి వేరే చోటు ఏర్పాటు చేసిన విషయంలో మంగళవారం ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరువర్గాల వారు అనపర్తి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాలనీలో నివాసముంటున్న సుగల రాజబాబు ఇంటి ఆవరణలో కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ స్తంభం ఉంది. దీనిని ఇంటి ఆవరణ నుంచి తొలగించి వేరే చోట ఏర్పాటు చేసేందుకు గాను రాజబాబు విద్యుత్‌శాఖకు దరఖాస్తు చేసుకోవడంతోపాటు అధికారుల సూచనల మేరకు ఎస్టిమేట్ రుసుం చెల్లించాడు. దీంతో గత డిసెంబర్ నెలలో స్తంభాన్ని మార్చిన విద్యుత్‌శాఖ సిబ్బంది విద్యుత్ లైన్‌ను మాత్రం మంగళవారం ఏర్పాటు చేశారు. అయితే రాజబాబు ఇంటి ఆవరణలో తొలగించిన విద్యుత్ స్తంభాన్ని తిరిగి ఏర్పాటు చేసిన ప్రదేశంపై స్థానికుల్లో అభ్యంతరాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చోటు చేసుకున్న ఘర్షణ కొట్లాటకు దారితీసింది. దీంతో ఇరువర్గాల వారు అనపర్తి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. మంగళవారం రాత్రి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఈ ఘటనలో ఒక వర్గానికి చెందిన వారినే స్టేషన్‌లో ఉంచి, మరో వర్గాన్ని ఇళ్లకు పంపివేశారని ఆరోపిస్తూ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ విషయమై ఎస్సై పి.అప్పారావును వివరణ కోరగా ఇరు వర్గాల నుంచి ఫిర్యాదులు అందాయని, దీనిపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

వైభవంగా ముత్యాలమ్మ తీర్థం

అనపర్తి: మండలంలోని కొప్పవరంలో వేంచేసివున్న ముత్యాలమ్మ అమ్మవారికి సోమవారం రాత్రి జాతర, మంగళవారం తీర్థ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి దర్శించుకున్నారు.

అడవుల పరిరక్షణ అందరి బాధ్యత

గోకవరం: అడవుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ఫోక్స్‌పేట అటవీశాఖ రేంజర్ ఎమ్.కరుణాకర్ అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని సూదికొండ రేంజ్ కార్యాలయంలో సిబ్బందికి మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనాలు మానవాళికి రక్షణ కవచాలన్నారు. క్షేత్రస్థాయిలో అటవీ ఉత్పత్తులు సేకరించేవారు వనాలకు నష్టం కలిగించకుండా అటవీశాఖ సిబ్బంది వారికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ రాజా, రైటర్ బి.గీత, సెక్షన్ ఆఫీసర్ భూపాల్, సిబ్బంది ప్రశాంత్‌కుమార్, జగదీష్, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ మాజీ సభ్యుడు జగ్గారావు మృతి

పెదపూడి: సంపర గ్రామ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు అద్దంకి జగ్గారావు(81) మంగళవారం అనారోగ్య కారణంగా మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. జగ్గారావు భార్య మాచరమ్మ ప్రస్తుతం గ్రామ సర్పంచ్‌గా, కొడుకు అద్దంకి ముక్తేశ్వరరావు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా పని చేస్తున్నారు. జగ్గారావు సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి విశేష సేవలు అందించారు.

దొమ్మేటి జయంతి రేపు

రంగంపేట: రాష్ట్ర శెట్టిబలిజ సంఘం వ్యవస్థాపకుడు దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని గురువారం బీసీ సంఘాల సభ్యులందరూ నిర్వహించాలని రాష్ట్ర శెట్టిబలిజ సంఘం మాజీ చైర్మన్ పాలిక శ్రీను కోరారు. మండల కేంద్రమైన రంగంపేటలో మంగళవారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు కేతా సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ గ్రామంలోను ఉదయం 9 గంటలకు జయంతి వేడుక ప్రారంభమవుతుందన్నారు. మాజీ సర్పంచ్‌లు గుత్తుల సుబ్రహ్మణ్యం, గురజారపు వీరభద్రరావు పాల్గొన్నారు.

క్షయపై అవగాహన

బిక్కవోలు: ఊలపల్లి గ్రామంలో పీహెచ్‌పీ సిబ్బంది మంగళవారం క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హై రిస్కు ప్రాంతాలైన స్థానిక ఇటుకల బట్టీల వద్ద నిర్వహించిన ఈ సదస్సులో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు.

దుర్గమ్మకు జలాభిషేకం

గోకవరం: కొత్త అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని గోకవరం దేవీచౌక్ ఆలయంలో కొలువైన కనకదుర్గమ్మ వారికి మంగళవారం అర్చకులు 108 బిందెలతో జలాభిషేకం చేశారు. ఆలయ అర్చకులు వల్లూరి జగన్నాథశర్మ, శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహిళలు 108 బిందెల జలాలతో అమ్మవారికి అభిషేకం చేశారు.

ఘనంగా నూకాలమ్మ తీర్థం

పెదపూడి: కాంద్రేగుల గ్రామంలో నూకాలమ్మ తీర్థం మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా పెదపూడి ఎస్సై పి.వాసు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి దర్శించుకున్నారు.

రాజానగరంలో..

రాజానగరం: గ్రామదేవత నూకాలమ్మ తీర్థం మంగళవారం వైభవంగా జరిగింది. సోమవారం రాత్రి గ్రామంలో జాతర నిర్వహించారు. భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

బాల్ బ్యాడ్మింటన్‌లో విద్యార్థుల ప్రతిభ

బిక్కవోలు: బాల్ బ్యాడ్మింటన్‌లో తమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించినట్టు స్థానిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కావలిలో జరిగిన 7వ రాష్ట్ర జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తూర్పుగోదావరి జిల్లా బాలికల జట్టు ద్వితీయ స్థానం సాధించిదని, అందులో తమ పాఠశాల్లో 10వ తరగతి చదువుతున్న రొంగల శిరీష, 7వ తరగతి చదువుతున్న బండారు చాందిని శ్రీయ పాల్గొన్నారని తెలిపారు.

హెల్పర్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

పెదపూడి: మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో హెల్పర్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఈ నెల 21 నుంచి స్వీకరిస్తున్నారని సామార్లకోట ప్రాజెక్టు సీడీపీఓ జీవీ రమణమ్మ సోమవారం తెలిపారు. ఈ నెల 31వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. జి.మామిడాడ మధ్యపేట కోడ్ నంబర్ 129లో జనరల్ ఓసీ రిజర్వేషన్‌లో సహాయకురాలు, పెదపూడి రామాలయం వీధిలో కోడ్ నంబర్97లో ఎస్‌సీ రిజర్వేషన్లో సహాయకురాలు, పెదపూడి రజకపేటలో కోడ్ నంబర్ 99లో ఎస్‌టీ రిజర్వేషన్‌లో సహాయకురాలు ఉద్యోగాలకు ఖాళీలు ఉన్నాయన్నారు. వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

రంగంపేట: గ్రామాల్లో ఏర్పాటు చేసే ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీరామరాజు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామ పంచాయతీకి ఆధార్ కేంద్రాలు ఆయా సచివాలయాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ పి. వెంకటరత్నం పాల్గొన్నారు.

క్రిస్టియన్ అసోసియేషన్ సమావేశం

మధురపూడి: ఏసుక్రీస్తు బోధనలు ఆచరించడం ద్వారా ప్రపంచశాంతి సాధ్యమవుతుందని యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు చిర్రా ప్రసాద్ అన్నారు. కోరుకొండ మండలం పశ్చిమగానుగూడెం న్యూఅపోస్తలిక్ ప్రార్ధన మందిరంలో మంగళవారం యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ మండల కమిటీ సమావేశం జరిగింది. ఇందులో క్రైస్తవులకు ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు.









సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLE FOR SALE

■ 2 No's మహీంద్రా మరాజో M2 & 2 No's Hyundai Creta E + డీజిల్ 2019 మోడల్. పై 4 కార్లు ఇంటర్నేషనల్ ట్రావెల్‌హౌస్ కాకినాడలో ఉన్నవి. ఫోన్: 82475 45835, 98856 66155 [V- 775222]

Real Estate

FLAT FOR SALE

■ కాకినాడ, ప్రతాప్‌నగర్, సాయిబాబా గుడి వీధిలో 100% వాస్తు, క్వాలిటీ కనస్ట్రక్షన్‌తో 2 BHK ఫ్లాట్స్ అందుబాటు ధరకే అమ్మకమునకు కలవు. ✆ : 94926 65028, 99499 00801 [R-455]

HOUSE FOR SALE

■ కాకినాడ, రాయుడుపాలెం, టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్ నందు 182 చ॥ గజాల్లో 2 BHK నార్త్ ఫేసింగ్ ఇండివిడ్యువల్ హౌస్ అమ్మబడును.✆ : 94912 22916, 73388 02766, (నో బ్రోకర్స్) [R-1675]

LAND FOR SALE

■ తూర్పు గోదావరి, కాకినాడ జిల్లా, జగ్గంపేట, హైవే 216, హాఫ్ km గుర్రపాలెం, ధారురోడ్ ఆనుకొని లేఔట్ కు అనువైన భూమి ఎ 5.05 సెంట్లు, ఎకరం 6 కోట్లు అమ్మబడును. 92961 07984 L [G-6387]

PLOT FOR SALE

■ కాకినాడ మాధవపట్టణం నందు 233 చ॥గ॥ దక్షిణ ముఖ ఖాళీ స్థలం అమ్మకం నకు కలదు. 9440180315 [HA-10551]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 S [R-5736]

BUSINESS OFFER

■ Capro కంపెనీ ప్రొవైడ్ అన్ని రకములైన బిజినెస్ ప్రాపర్టీ ప్రాజెక్టు కొరకు LAP & Agent's కావలెను, మంచి జీతం + కమీషన్, ✆ 9319814720. [T-1196145]

■ A growing Indian news channel : News9tv channel is on expansion mode is looking for channel partners / financers with an assured attractive returns on investment. Contact, Hyderabad ph: 8096852222 [HA-10671]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786698]

Wanted

■ అర్జెంట్‌గా కావలెను. హెవీ లైసెన్స్, JCB ఆపరేటర్స్ పర్కెట్ కాకినాడ. Cell: 81868 40554 [S-1156484]

■ రాజమండ్రి పరిసర ప్రాంతాలలో ప్ర॥ కం, ATMs సెక్యూరిటీ గార్డ్సు & సూపర్‌వైజర్స్, జీతం :10 to 13 వేలు. రూం+ భో. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, రాజమండ్రి. 93922 69369, 86390 54197 [R-952]

■ జాబ్స్ : సెక్యూరిటీ గార్డులు కావలెను. డ్యూటీ 8 గం॥లు, జీతం : 10వేలు, PF+ESI కలదు ✆ 83747 78269, 97018 16454 [B-976]

■ రాజమండ్రిలో ప్రముఖ బ్యాంక్ రికవరి ఏజెన్సీ నందు పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (టూవీలర్ మస్ట్) మరియు M.S ఎక్సెల్ వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్ (స్త్రీ/పు) కావలెను. ఫోన్: 9182571445, 6300184746. [C-781464]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్ ,నర్సులు, వంటవారు, RMP. Dr. Q:5th- డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7993583999 [HA-1124]

■ హైదరాబాద్ వృద్ధాశ్రమంలో పని॥కు రెసి॥ లేడీకేర్ టేకర్స్, రెసి॥ వంటవారు (వ: 35సం॥ ఆపైన) & ఆయాలు కావలెను. మంచి జీతం ఫ్రీ వసతి, భోజన సదుపాయం. సంప్ర: Ph: 9700006699, 7981467036. [H-793538]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం॥ 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795256]

■ విజయవాడలో ప్రముఖ హోంకేర్ ఆఫీస్‌కి వృద్ధులను, బెడ్‌పేషంట్ లను వారి ఇంటి వద్దె చూసుకొనుటకు కేర్‌టేకర్స్ M/F కావలెను. జీతం 15-20K వసతి+భోజనం✆ 94942 25282, 72070 72559 [B-970]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం: 16K-18K. విజయవాడ. Ph: 9640528899, 9640648899 [HA-1117]

■ యూకేకి చెందిన ఇన్సూరెన్సు కంపెనీ యందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ, జీతం: 3.6 Lpa, రెజ్యూమ్ పంపవలసిన ఐడి: workforce@e-ssure.com [HA-10682]

■ MEGA GROUP MAN POWER & Security సంస్థ విస్తరణలో భాగంగా AP & TS లలో జిల్లాల వారీగా ఈ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి ఫ్రాంచైజ్ ఇవ్వబడును. (పెట్టుబడి లేదు). సెల్ : 70826 10569, 70931 25169. [NA-5449]

■ ఆకాశ ఎయిర్‌లైన్స్‌లో వర్క్ చేయుటకు ఎయిర్ క్యాబిన్ సూపర్‌వైజర్స్, టీం లీడర్స్, సూపర్‌వైజర్స్, కస్టమర్‌కేర్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ సూపర్ వైజర్స్ కావలెను. Qly: 10th-డిగ్రీ, డిప్లొమా, బి.టెక్, జీతం: 23,000/- To 29,000/- రూం + ఫుడ్ ఫ్రీ. వ: 18-35 సం॥. ✆ 8885039153. [B-762882]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- ప్రభుత్వ పాఠశాలలో రాగి జావ పంపిణీ ప్రారంభం


విద్యార్థులతో కలిసి రాగిజావ తాగుతున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు


సీతానగరం ప్రభుత్వ హైస్కూల్లో విద్యార్థులకు రాగిజావ పంపిణీ


గాదరాడ హైస్కూల్లో రాగిజావ పంపిణీ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు


గోకవరంలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు

అనపర్తి: విద్యార్థులకు పోషకాలతో కూడిన రుచి, శుచికరమైన పౌష్టికాహారాన్ని అందించే లక్ష్యంతో జగనన్న గోరుముద్ద పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో అమలు చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకంలో విద్యార్థులకు ప్రతీ మంగళ, గురు, శనివారాల్లో రాగి జావ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.రాగి జావ వల్ల ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ప్రోటీన్, కార్బోహైడ్రేడ్స్ తదితర పోషకాలు విద్యార్థులకు అందుతాయని అన్నారు. అనంతరం విద్యార్థులకు రాగి జావను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు సత్తి గీతావర లక్ష్మి, సర్పంచ్ వారా కుమారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర రెడ్డి, భవ్రా జుల కార్పొరేషన్ డైరెక్టర్లు సత్తి రామకృష్ణారెడ్డి, షణ్ముఖి చిట్టిరాజు, వైస్ ఎంపీపీ కర్రి దాసు, ఎంపీటీసీ సభ్యులు బండారు శ్రీనివాసరావు, కొండేటి భీమేష్, పార్టీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్, వ్యవసాయ సలహామండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు విజయకుమారి, పాఠశాల హెచ్ఎం నల్లమిల్లి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన పౌష్టికాహారం

గోకవరం: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు జగనన్న గోరుముద్ద పథకంలో పౌష్టికాహారం కూడా అందిస్తోందని ఎంపీపీ సుంకర శ్రీవల్లి, జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ పేర్కొన్నారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం వారు ప్రారంభించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల సచివాలయాల కన్వీనర్ దాసరి రమేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, పార్టీ నాయకులు సుంకర వీరబాబు, కర్రి సూరారెడ్డి, టౌన్ కన్వీనర్ చింతల అనిల్‌కుమార్, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఎస్ఎస్ ఆలీషా పాల్గొన్నారు.

విద్యకు అత్యంత ప్రాధాన్యం

సీతానగరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అన్నారు. స్థానిక సీతానగరం ప్రభుత్వ హైస్కూల్లో మండల విద్యాశాఖాధికారి కె.స్వామినాయక్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. ఎంపీపీ జ్యోత్స్న, వైస్ ఎంపీపీ 2 సత్యం మదన్‌బాబు, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు కోండ్రపు ముత్యాలు, ఎంపీటీసీ వెన్నెల అప్పల నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు ఘంటా శ్రీనివాస్, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి డాక్టర్ బాబు పాల్గొన్నా రు. ఎంఈవో స్వామినాయక్ మాట్లాడుతూ మండలంలో 5,145 మంది విద్యార్థులకు రాగిజావ అందజేస్తున్నామన్నారు. హెచ్ఎం పుష్పలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెదపూడి మండలంలో..

పెదపూడి: మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ పంపిణీ మంగళవారం ప్రారంభించారు. విద్యాభివృద్ధికి సీఎం జగన్ పెద్దపీట వేసి కృషి చేస్తున్నారని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు అన్నారు. పెదపూడి ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.సత్యనారాయణ, సర్పంచులు కొటికలపూడి చినబాబు, వుండ్రు చంద్రకళ, సుందరపల్లి ప్రమీళ, డొకుబుర్ర మీనాక్షి, ఎంపీటీసీ సభ్యులు సమ్మంగి దుర్గాప్రసాద్, సుందరపల్లి సుధాకర్‌బాబు పాల్గొన్నారు.

బిక్కవోలు మండలంలో..

బిక్కవోలు: మండలంలోని అన్ని పాఠశాలల్లో గల విద్యార్థులకు మంగళవారం రాగిజావ పంపిణీ ప్రారంభించినట్టు ఎంఈఓ ఎ. శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతి నిధులు, అధికారులు, ఎస్ఎంసీ ఛైర్మన్లు, ఉపాధ్యాయులు పాల్గొని రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు.

రంగంపేట మండలంలో..

రంగంపేట: మండలంలోని సుభద్రంపేట ఎంపీపీ యూపీ పాఠశాల్లో రాగిజావ పంపిణీని జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు ప్రారంభించారు. జెడ్పీకో-ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ కూటి సాయితాతారావు, ఎస్ఎంసీ చైర్మన్ ప్రగఢ వీరబాబు, ఎంఈఓ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కోరుకొండ మండలంలో..

మధురపూడి: మండలంలోని పాఠశాల్లో విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. గాదరాడ హైస్కూల్లో జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు చేతులమీదుగా ఈ కార్యక్రమం జరిగింది. ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, ఎంఈఓ కుశలవ దొర, సర్పంచుల సమాఖ్య మండలాధ్యక్షుడు కడియాల పాపారావు, హెచ్ఎం గణపతిరావు, వైఎస్సార్ సీపీ నాయకులు హరిబోలు చినబాబు పాల్గొన్నారు.





